# ఆదివాసి శిక్షా ఋణ యోజన (ఆ.శి.ఋ.యో)

# (Education Loan Scheme of NSTFDC)

1. **పథకం యొక్క ఉద్దేశాలు (OBJECTIVE OF THE SCHEME)**

   భారత దేశంలో వృత్తిపరమైన మరియు సాంకేతిక కోర్సులను, పి.హెచ్.డి.తో సహా, అభ్యసించుటకు అర్హులైన ఆదివాసులకు తగ్గించబడిన వడ్డీ రేట్లతో ఋణాలను అందించడం.

2. **అర్హత ప్రామాణికాలు ( ELIGIBILITY CRITERIA)**

   i) విద్యార్థి గిరిజన జాతికి చెంది ఉండాలి.

   ii) విద్యార్థి యొక్క కుటుంబ ఆదాయం దారిద్ర్య రేఖ పరిమితి (డి.పి.ఎల్) కి రెండింతలకు మించి ఉండకూడదు. గ్రామీణ ప్రాంతాలకు ఇది ప్రస్తుతం సంవత్సరానికి రూ,,లు. 39,500/- మరియు పట్టణ ప్రాంతాలకు సంపత్సరానికి రూ,,లు 54,500/- గానూ పరిమితింపబడి, ప్రణాళికా సంఘం యొక్క నియమాలను బట్టి ఎప్పటికప్పుడు సవరించబడుతూ ఉంటుంది.

   iii) ధరఖాస్తుదారుడు భారతీయ ప్రభుత్వ సంస్థ చే గుర్తింపబడిన కాలేజీ / సంస్థలో ఎంపిక కాబడి/అర్హత కలిగివున్న కోర్సులో ప్రవేశాన్ని పొందివుండాలి.

   iv) చదువు నిమిత్తం ధరఖాస్తుదారు వేరే ఏ ఇతర ఋణాన్ని పొంది వుండకూడదు. దీనికి సంబంధించి ధరఖాస్తుదారు ఒక ప్రమాణ పత్రాన్ని (అఫిడవిట్) సంబంధిత నిధులను మళ్లించే రాష్ట్రీయ ఛానెలైజింగ్ ఏజెన్సీ (ఎస్.సి.ఏ) కు దాఖలు చేసుకోవలసి ఉంటుంది.

3. **బోధించబడే కోర్సులు (COURSES COVERED):**

   యు.జి.సి./ ప్రభుత్వం/ ఏ.ఐ.సి.టి.ఇ/ ఏ.ఐ.బి.ఎమ్.ఎస్/ ఐ.సి.ఎమ్.ఆర్. లచే అనుమతింపబడిన కాలేజీలు/

   విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తూ ఉండే వృత్తిపరమైన మరియు సాంకేతిక కోర్సులకు, పి.హెచ్.డి.తో సహా, ఈ విద్యా ఋణం లభిస్తుంది.

4. **ఋణానికి పరిగణించబడే ఖర్చులు (EXPENSES CONSIDERED FOR LOAN):**

   ఈ క్రింది వాటికి అయ్యే ఖర్చులను భరించడానికి ఈ విద్యా ఋణం ఉద్దేశింపబడింది:

   ప్రవేశ రుసుము, పరీక్ష రుసుము, గ్రంధాల రుసుము, ప్రయోగశాల రుసుము మరియు సంస్థకు చెల్లించవలసిన ట్యూషన్ రుసుము, కాషన్ డిపాజిట్, బిల్డింగ్ ఫండ్/ సంస్థాగతమైన బిల్లు/ రసీదులతో బలపరచబడే, తిరిగి వాపసు ఇవ్వబడే డిపాజిట్. అయితే, మొత్తం కోర్సు యొక్క ట్యూషన్ రుసుముకు అయ్యే ఖర్చులో ఇది 10 శాతానికి మించకుండా ఉండే షరతుకు లోబడి ఉండాలి.

**భోజనం మరియు వసతి ఖర్చులు:** సంబంధిత ప్రభుత్వ కాలేజి/సంస్థ వసూలు చేసిన వాస్తవ ఖర్చులు. ప్రైవేటుగా భోజనం మరియు వసతి సౌకర్యాలన్ని స్వయంగా ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వ కాలేజీలు / సంస్థల యొక్క నిబంధనల ప్రకారం వీటికయ్యే ఖర్చులు చెల్లించబడతాయి. అయితే, ఈ భోజన మరియు వసతి సౌకర్యాలు సంబంధిత సంస్థలలో లేని సందర్భంలో అయా ప్రాంతాలలో ఉండే ప్రభుత్వ హాస్టళ్ళకు వర్తించే రేట్ల ప్రకారం అటువంటి చెల్లింపులు క్రమబద్దీకరించబడతాయి.

కోర్సును పూర్తి చేయడానికి అవసరమయ్యే ప్రయాణ ఖర్చులు, పుస్తకాలు, స్టేషనరీ, కంప్యూటర్, యంత్రపరికరాలు/పనిముట్లు మొదలైనవి.

ఋణ సౌకర్యం అమలు అపుతున్నప్పుడు, సమగ్ర భీమా రక్షణను తీసుకునే విద్యార్థికి కట్టవలసి ప్రీమియం.

కోర్సును పూర్తిచేయడానికి అవసరమయ్యే ఏ ఇతర ఖర్చులయినా, అంటే విజ్ఞాన యాత్రలు, ప్రాజెక్ట్ వర్క్, పరిశోధనా వ్యాసం (థిసిస్) మొదలైనటువంటివి.

5. **ఋణ పరిమితి/అందించే సహాయం పరిమాణం (LOAN LIMIT/QUANTUM OF ASSISTANCE):** మొత్తం కోర్సు జరుగుతున్నంత కాలం, దానికయ్యే ఖర్చులో 90 శాతం ఖర్చు/డిపాజిట్ ను తన రాష్ట్రీయ/ కేంద్ర పాలిత నిధులని మళ్లించే సంస్థ (ఎస్.సి.ఏ)ల ద్వారా ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. కలుగజేస్తుంది, అర్హత కలిగివున్న కుటుంబానికి, గరిష్టంగా ఇచ్చే ఋణం సొమ్ము రూ//లు. 5 లక్షలకు మించకుండా ఉన్నంతవరకూ.

మిగిలిన 10 శాతాన్ని విద్యార్థి భరించాలి మరియు/ లేక ఎస్.సి.ఏ. అందిస్తుంది. విద్యార్థి పొందే ఉపకార వేతనం/ సహాయకుడి వేతనం ఋణగ్రహిత వంతుగా అందించబడిన సొమ్ముగా భావించబడుతుంది.

విద్యార్థి పొందే ఉపకార వేతనం సొమ్ము/విద్యార్థికి చెల్లించవలసిన/అతను అందుకునే ఇతర ఆర్థిక సహకారం అతను చెల్లించవలసిన సొమ్ములో సర్దుబాటు చేయబడుతుంది.

లబ్దిదారుడు/ఎస్.సి.ఏ. అందించే సొమ్ము (కంట్రిబ్యూషన్) అర్ధసంవత్సరా నికి/ సంవత్సరానికి అన్న ప్రాతిపదికపై ఋణ పంపిణి జరుగుతుంది. .

ఒకే కుటుంబాన్నుండి ఒకరి కంటే ఎక్కువ విద్యార్థులు, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. పథకం క్రింద ఋణాన్నిపొంద వచ్చును. అయితే, ఇది ఒక కుటుంబానికి మొత్తం మీద ఇచ్చే రూ//లు 5 లక్షల ఋణ పరిమితికి లోబడి ఉండాలి.

6. **వడ్డీ రేటు (RATE OF INTEREST)**

ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. తను ఇచ్చిన వాటాపై విద్యార్థి వద్ద నుండి వార్షిక వడ్డీ 3 % చొప్పున వసూలు చేస్తుంది. ఎస్.సి.ఏ. తన వంతుగా లబ్దిదారుని వద్ద నుండి వార్షిక వడ్డీని 6% వరకూ వసూలు చేయవచ్చు.

7. **ఋణం చెల్లింపు పై తాత్కాలిక నిలుపుదల/తిరిగి చెల్లించే కాలవ్యవధి (MORATORIUM / REPAYMENT PERIOD)**

**ఋణం చెల్లింపు పై తాత్కాలిక నిలుపుదల.**

ఋణంపై వడ్డీను మరియు ఋణాన్ని తిరిగి చెల్లించడాన్ని నిలుపుదల చేసే కాల వ్యవధి కోర్సు జరిగే పూర్తి కాలం మరియు ఉద్యోగం దొరికిన తరువాత ఒక ఏడాది లేక ఆరు నెలల కాలవ్యవధి, ఏది ముందు అయితే అది. ఏది ఏమైనా వడ్డీ మాత్రం ఋణ పంపిణి చేయబడిన ప్రతి వాయిదా మొదటి రోజునుండి వసూలు చేయబడుతుంది

**తిరిగి చెల్లించడం (REPAYMENT)**

(i) నిలుపుదల చేయబడిన కాలవ్యవధి ముగిసిన తరువాత, తీసుకున్న ఋణాన్ని త్రైమాసిక వాయిదాలలో గరిష్టంగా 5 ఏళ్ల లోపు తిరిగి చెల్లింపబడాలి. అయితే, ఆ ఋణాన్ని తిరిగి చెల్లించే మొత్తం కాలవ్యవధి మరియు చెల్లింపును నిలుపుదల చేయబడిన కాలవ్యవధి కలిసి ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. ద్వారా ఎస్.సి.ఏ.లకు మొట్ట మొదట సారిగా ఋణాన్ని చెల్లించిన తేదీ నుండి, మొత్తం మీద 10 సంవత్సరాలకు మించకూడదు.

(ii) చదువును విరమించుకున్న (డ్రాప్ అవుట్) సందర్భాలలో, సంస్థ /కాలేజి నుండి చదువును విరమించుకున్న తేదీ నుండి 6 నెలల లోపున తిరిగి చెల్లించడం ప్రారంభమై, 20 త్రైమాసిక వాయిదాలలో చెల్లించబడాలి.

8. **నిధులను విడుదల చేయడం, నిధుల వినియోగం మరియు. పురోగతిపై నివేదికలను దాఖలు చేయడం (RELEASE OF FUNDS, SUBMISSION OF FUNDS UTILISATION AND PROGRESS REPORTS.**

**ఏ) నిధులను విడుదల చేయడం (RELEASE OF FUNDS)**

i. రాష్ట్ర ప్రభుత్వపు హామీ అందుబాటులో ఉన్నప్పుడు మరియు ఇతర వినియోగ, ప్రస్తుతం ఉన్న ఋణంపై తిరిగి చేయవసిన చెల్లింపులు వంటి షరతులను బట్టి, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. నిధులను ఎస్.సి.ఏ.లకు విడుదల చేస్తుంది.

ఎస్.సి.ఏ.లు ఈ క్రింది వాటిని చేస్తాయిః

ఏ) సంస్థలకు/కాలేజీలకు చెల్లించవలసినవిః ఋణగ్రహీత సంస్థ  లు/కాలేజీలు జారీ చేసిన డిమాండ్ లేఖ/నోటీసును ఎసి.సి.ఏ.లకు దాఖలు చేయడంతో, అటువంటి విద్యాసంస్థకు/ కాలేజీకు నేరుగా అటువంటి చెల్లింపును ఎస్.సి.ఏ. చేస్తుంది.

బి) విలువైన వస్తువులు, అంటే కంప్యూటర్ మొదలైనవాటికి అయ్యే ఖర్చును ఎస్.సి.ఏ. నేరుగా అమ్మకం దారునికి / ఏజెన్సీలకు వీలైనంత వరకూ చెల్లిస్తాయి మరియు/లేక సంబంధిత ఋణ గ్రహీతకు ఇటువంటి చేయబడిన ఖర్చును  తిరిగి చెల్లించబడుతుంది (రి-ఇంబర్స్ మెంట్).

సి) కాలేజీ/సంస్థ   యొక్క డిమాండ్/అవసరాన్ని బట్టి దశలవారీగా ఋణాన్ని విడుదల చేయడం జరుగుతుంది.

iii) అవసరమైన చోటల్లా ఋణగ్రహీత అర్హతను పొంది ఉన్నప్పుడు, సంస్థకు/అమ్మకం దారునికి ఎస్.సి.ఏ. చెల్లింపులను విడుదల చేయడానికి హామీ పత్రాన్నిస్తుంది.

**బి) నిధుల వినియోగం (FUND UTILISATION):**

ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. చెల్లించిన 30 రోజుల లోపల ఎస్.సి.ఏ.లు, సంబంధిత సంస్థ/ఏజెన్సీచే నిర్ణయించబడిన విధంగా, ఫీజు చెల్లించడానికి చివరి రోజు మొదలైన వాటిని పరగణనలోనికి తీసుకుంటూ, నిధులను వినియోగించుకోవాలి.

**సి) పురోగతిపై నివేదికలను దాఖలు చేయడం (SUBMISSION OF PROGRESS REPORTS):**

ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి ఋణాన్ని సంబంధిత ఎస్.సి.ఏ.కు విడుదల చేసిన 90 రోజుల లోపల, రసీదు(లు)/బిల్లులు/నగదు మెమోల నకళ్లతో ఎస్.సి.ఏ. వినియోగ నివేదికలను పంపిస్తుంది. గతంలో విడుదల చేసిన వాయిదా సొమ్ముపై పూర్తి వివరాలతో వినియోగ నివేదికను పంపిన తరువాతనే, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి సంబంధిత ఎస్.సి.ఏ.కు తదుపరి విద్యా ఋణాన్ని విడుదల చేస్తుంది.

9. **విద్యా ఋణాన్ని పొందడానికి కావలసిన అర్హతలుః (REQUIREMENTS TO AVAIL EDUCATION LOAN**):

(i) ధరఖాస్తు ఎలా చేయాలి (HOW TO APPLY):  ఎస్.సి.ఏ. వారు నిర్ణయించిన నమూనా (ప్రిస్క్రైబ్డ్ ఫార్మట్) ప్రకారం అర్హత కలగివున్న విద్యార్థులు అతని/ఆమె యొక్క స్థిర నివాసమైన రాష్ట్ర/కేం.పా.

ప్రాంతంలో ఉండే ఎస్.సి.ఏ.లకు ఋణానికై ధరఖాస్తు చేసుకుంటారు.

(ii) ప్రమాణ పత్రం (AFFIDAVIT):  సంబంధిత ఎస్.సి.ఏ. కు తాను విద్యాపరమైన అవసరాలకై ఏ ఇతర ఆధారాలనుండి ఇంతకు ముందెన్నడూ ఏ ఇతర ఋణాన్ని తీసుకుని ఉండలేదని ధరఖాస్తు

దారుడు ఒక హామీ పత్రాన్ని సమర్పించవలసి ఉంటుంది.

(iii) ధరఖాస్తుతో పాటుగా జతచేయవలసిన, ధృవీకరించబడిన (ఎటెస్టెడ్) పత్రాల నకళ్లుః

- తగిన అధికారిచే ఆదివాసి తెగకు చెందివున్నట్లు జారీ చేయబడిన ధృవీకరణపత్రం.
- తగిన అధికారిచే జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రం.
- పుట్టిన తేదీని ధృవపరుస్తూ/బలపరుస్తూ ఉండే పాఠశాలను వదిలివేసినప్పుడు తీసుకున్న ధృవీకరణ పత్రం (స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్)
- విద్యార్హతల ధృవీకరణ పత్రాలు – 10వ, 10+2, పట్టబద్ర(గ్రాడ్యుయేషన్) మరియు పి.జి.
- విద్యాసంస్థ / కాలేజీ నుండి ప్రవేశాన్ని ధృవపరుస్తూ ఇచ్చిన లేఖ, దానితో పాటుగా ఫీజు మరియు చెల్లించవలసిన ఇతర రుసుముల కాలవ్యవధితో కూడిన వివరాలు, అంటే వార్షిక/అర్థ సంవత్సరం చెల్లింపులు వంటి వివరాలతో.
- ఇప్పటికే ప్రవేశాన్ని పొంది ఉన్నట్లయితే, విద్యాసంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు

(iv) యు.జి.సి./ ప్రభుత్వం/ ఏ.ఐ.సి.టి.ఇ/ ఏ.ఐ.బి.ఎమ్.ఎస్/ ఐ.సి.ఎమ్.ఆర్ మొదలైన వాటిచే అనుమతింపబడిన కాలేజీలు/ విశ్వ విద్యాలయాలచే నిర్వహించబడు కోర్సులలో ప్రవేశానికి ఎంచుకోబడిన/ ప్రవేశాన్నిసాధించిన, లక్ష్యంగా పెట్టుకున్న వర్గాలకు సంబంధించిన విద్యార్ధులకు ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. విద్యా ఋణం అనుమతించబడుతుంది.

(iv) ఎస్.సి.ఏ. సంతృప్తి చెందిన మేరకే విద్యా ఋణాలు ప్రతి ఒక కేసును దేనికదే అన్న ప్రాతిపదికపై పరిశీలించిన మీదట మంజూరు చేయబడి, చెల్లింపు చేయబడతాయి. ఎసి.సి.ఏ. అర్హులైన ధరఖాస్తుదారులకు వెంటనే ఋణాన్ని మంజూరు చేస్తూ ఆదేశాలను జారీ చేయాలి, అలాగే నిధులను కూడా సకాలంలో విడుదల చేయాలి.

10. **పథకాన్ని పర్యవేక్షించడం (MONITORING OF SCHEME):**

**ఫలితాల నకలును ఎస్.సి.ఏ. కు దాఖలు చేయడం:** ఋణం అమలు అవుతున్న కాలంలో ఋణగ్రహీత

i. ఫలితాల పత్రాన్ని (రిజల్ట్స్ షీట్)/ప్రతీ పరీక్ష యొక్క ధృవపత్రాన్ని ఎస్.సి.ఏ.కు దాఖలు చేయాలి.

ii. పీటి వ్రాత (ఎండార్స్ మెంట్)/డిగ్రీ ధృవపత్రాల మీద మార్కింగ్ చేయడం: ఋణగ్రహీత అసలు (ఒరిజినల్) డిగ్రీ ధృవత్రాన్ని తాను అందుకున్న వెంటనే, తాను ఋణం తీసుకున్నట్లు ఎండార్సు చేయడానికి ఎస్.సి.ఏ. కు దాఖలు పరుస్తానని, వాగ్దానం చేస్తూ వ్రాసి ఇచ్చిన పత్రం (అండర్ టేకింగ్)/ ప్రమాణ పత్రాన్ని (అఫిడవిట్) నాన్-జుడిషియల్ స్టాంపు పేపరు మీద వ్రాసి, ఎస్.సి.ఏ.కు ఇవ్వవలసి ఉంటుంది.

iii. ప్రతీ సంవత్సరం, సంబంధింత ఎస్.సి.ఏ. విద్యాసంస్థకు/ కాలేజీకు విద్యార్ధి తీసుకున్న ఋణం మరియు ఇంకా మిగిలివున్న, చెల్లించవలసివున్న బాకీను గురించి తెలియజేస్తుంది.

iv. సంబంధిత ఎసి.సి.ఏ. డిగ్రీ/ధృవపత్రం మీద తీసుకున్న ఋణం, ఇంకా మిగిలివున్న, చెల్లించవలసి ఉన్న ఋణ బాకీను గురించిన వివరాలను మార్క్ చేస్తుంది.

11. **ఆదాయాన్ని కలుగజేసే కార్యకలాపాలకు ఋణం (LOAN FOR INCOME GENERATING ACTIVITIES)**

(i) కోర్సు పూర్తయిన తరువాత, దారిద్ర్య రేఖకు రెండింతలు (డి.పి.ఎల్.) పరిమితి వరకూ వార్షిక కుటుంబ ఆదాయాన్ని కలిగివున్న ఋణ గ్రహీతలు, సంబంధిత ఎస్.సి.ఏ.కు స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని కలుగజేస్తూ ఉండే కార్యకలాపాలను చేపట్టడానికై, ఋణం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు. ఆ విధంగా ఇచ్చే ప్రతి ఋణం కూడా ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి యొక్క ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల ప్రకారం విడిగా, వేరే ఇచ్చిన ఋణంగా భావింపబడుతుంది.

(ii) ప్రస్తుతం ఉన్న విద్యా ఋణంతో పాటుగా ఆదాయాన్ని కలుగజేసే కార్యకలాపాలకు ఋణాన్ని ఇవ్వడానికి పరిశీలిస్తున్నప్పుడు దానికి ఉండే పరిమితి:-
కుటుంబానికి రు. 10 లక్షలు. ఇందులో, మొత్తం అవసరమయ్యే నిధులలో 10 శాతం ఎస్.సి.ఏ.చే మార్జిన్ సొమ్ము/ఆర్థిక సహాయం (సబ్సిడీ) గా, మరియు/లేక సంబంధిత పథకం యొక్క నిబంధనల ప్రకారం, ప్రారంభకుని (ప్రమోటర్) చే అందించబడే ఆర్థిక మద్దతు (ప్రమోటర్ కంట్రిబ్యూషన్) గా ఇవ్వబడుతుంది.

(iii) ఒకవేళ ఆదాయాన్ని కలిగించే కార్యకలాపాల కోసం ఋణాన్ని అందుకుని ఉన్నట్లయితే, దాని నుండి అర్థమయ్యేది ఏమిటంటే: వడ్డీతో సహా, ఏమైనా ఉంటే, విద్యా ఋణం, ఈ ఆదాయాన్ని కలిగించే కార్యకలాపాలకు ఉద్దేశింపబడిన మొత్తం ఋణంతో కలుపబడి ఉంటుంది. ఈ రెండు ఋణాలపై కూడా ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. నుండి తీసుకున్న మొత్తం ఆర్థిక సహాయంపై వడ్డీ రేటు వసూలు చేయడం జరుగుతుంది. ఒక కుటుంబానికి ఇచ్చే మొత్తం ఋణం రు. 5 లక్షల పై వార్షిక వడ్డీ @3% గా నిర్ణయించబడి, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. చే ఎస్.సి.ఏ. నుండి వసూలు చేయబడుతుంది. తిరిగి ఎసి.సి.ఏ. ఋణగ్రహీతనుండి @6% వార్షిక వడ్డీని వసూలు చేయవచ్చు. మొత్తం ఋణానికి కలిసి రు. 5 లక్షలకు మించి ఉండే ఋణానికి (ఆదాయాన్ని కలిగించే కార్యకలాపాలకు మరియు విద్యా ఋణం) ఎస్.సి.ఏ.నుండి ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. 5% వార్షిక వడ్డీని వసూలు చేస్తుంది. ఎసి.సి.ఏ. తిరిగి ఋణగ్రహీత వద్ద నుండి వార్షిక వడ్డీని 8% వరకూ వసూలు చేయవచ్చు.